క్లుప్తంగా

ఖరీఫ్ సాగుకు సమాయత్తం



కల్లివెట్టులో నారు నాటుతున్న కూలీలు

బుచ్చినాయుడుకండ్రిగ : మండలంలోని ఖరీఫ్ సాగు పనులకు రైతులు సన్నద్ధమయ్యాయి. నెలవాయి, వేణుగోపాలపురం, కల్లివెట్టు, తలారివెట్టు, వేణుగోపాలపురం, కనమనం బేడు, చిన్నపాలేడు, పెద్దపాలేడు, ఆర్ అనంతాపురం, జీఎన్‌కండ్రిగ, జంబుగోళం గ్రామాల్లో ఖరీఫ్ వరి నాట్ల పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. దుక్కిదున్ని వరి నాట్లు నాటుతున్నారు. మెట్ట భూముల్లో బోరు మోటార్లు, బావుల వద్ద 11 గ్రామాల్లో 1,500 ఎకరాల మెట్ట పొలాల్లో వరినాట్లు నాటుతున్నారు. కూలీలకు రోజుకు రూ.500 గిట్టుబాటు అవుతుంది. వరినాట్లు ప్రారంభం కావడంతో మహిళా కూలీలకు, దుక్కి దున్నేందుకు మడకలకు డిమాండ్ ఏర్పడింది. గంగ నీటిని వదిలితే సాగు నీటికి ఇబ్బంది ఉండదనే ఆశతో రైతులు ఉన్నారు. నెల రోజుల పాటు వ్యవసాయ పనులు ఉంటాయని, వరితోపాటు మెట్ట భూముల్లో వేరుశనగ విత్తేందుకు విత్తనాలు సిద్ధం చేసుకుంటున్నారు.

శేష వాహనంపై అగస్తీశ్వరుడి చిద్విలాసం



శేషవాహనంపై అగస్తీశ్వరస్వామి

నారాయణవనం: సముదాయం గ్రామంలోని టీటీడీ అనుబంధ మరగదవల్లీ సమేత అగస్తీశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి శేషవాహనంపై ఉత్సవర్లు విహరిస్తూ భక్తుల నుంచి హారతులు అందుకున్నారు. ఉదయం 10.30 గంటలకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప, నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం నిత్య పూజాదికైంకర్యాలను అందుకున్న ఉత్సవమూర్తులు శేషవాహనాన్ని అధిరోహించారు. మేళతాళాలు, కోలాటాల మధ్య సముదాయం వీధుల్లో శేషవాహనంపై అగస్తీశ్వరుడు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, అర్చకులు రమేష్ గురుకళ్, గౌతం గురుకళ్ పాల్గొని పర్యవేక్షించారు. గురువారం సాయంత్రం అగస్తీశ్వరస్వామి నంది వాహనంపై ఊరేగనున్నారు.

చలివేంద్రం ప్రారంభం

శ్రీకాళహస్తి: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ వద్ద బుధవారం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని అధ్యక్షుడు కామేష్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా పాదచారుల దాహార్తిని తీర్చడం కోసం ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణవ్యాప్తంగా చలివేంద్రాలు ప్రారంభించనున్నట్లుతెలిపారు. తొలిరోజు మజ్జిగ అందజేశారు. సభ్యులు రవి, నెల్లూరు శ్రీను, హరిబాబు, వెంకటేష్, లోకేష్‌బాబు, చంద్ర, మునిచంద్ర, చక్రపాణి, రామచంద్ర పాల్గొన్నారు.

అందుబాటులో ఉంటా.. ఆదరించండి

- నాన్ లోకల్‌కు ఓట్లు వేస్తే మీకు దొరకరు
- ఊరందూరుకు బొజ్జల కుటుంబం ఏమైనా చేసిందా?
- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



ప్రచారంలో ఎమ్మెల్యే బియ్యపు మధు, ఎంపీ గురుమూర్తి

శ్రీకాళహస్తి: గత ఎన్నికల్లో ప్రజలు ఎమ్మెల్యేగా తనను ఎన్నుకున్న తరువాత ఐదు సంవత్సరాలుగా సేవకుడిగా అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నానని, మరోసారి ఆదరిస్తే మరింతగా శ్రీకాళహస్తిని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని 32, 33, 34, 35వ వార్డుల్లో ఎంపీ గురుమూర్తితో కలిసి ఎమ్మెల్యే ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో పాల్గొన్నారు. వెంకటగిరి బస్టాండు, దర్గావీధి, పానగల్‌రోడ్డు, శ్రీరామ్‌నగర్‌కాలనీ, అగ్రహారం, ప్రాజెక్టువీధి ప్రాంతాల్లో ఎమ్మెల్యే పర్యటించగా, అడుగడుగునా ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఆయా ప్రాంతాల్లో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత నియోజకవర్గ ప్రజలందరికీ అందుబాటులో ఉన్నానని కష్టాల్లో, సుఖాల్లో తోడుగా నిలుస్తున్నానని తెలిపారు. రూ.50 చార్జీతో నియోజకవర్గంలో ఎక్కడి నుంచి వచ్చి అయిన తనను కలుసుకోవచ్చని, టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌ను కలవాలంటే రూ.10వేలు ఖర్చు చేసి హైదరాబాద్‌కు వెళ్లాలని, పోయినా అక్కడ ఆయన ఉంటాడో ఉండడో అని ఆరోపించారు. తనకు శ్రీకాళహస్తి అంటే పిచ్చి ప్రేమ అని, శ్రీకాళహస్తి ప్రజలకు ఏదో చేయాలని తపన ఉందని తెలిపారు.అందుకే కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి సేవ చేశానన్నారు. సొంత నిధులు రూ.కోట్లు వెచ్చించి మందులు, నిత్యావసరాలు, ఆస్పత్రులకు వెళ్లే వారికి వైద్య సహాయం ఇలా ఎన్నో సేవలు చేసినట్లు తెలిపారు. బొజ్జల సుధీర్ ఇప్పటి వరకు సొంత ఊరు ఊరందూరుకు కానీ, సొంతపార్టీలో నాయకులు, కార్యకర్తలకు ఏమీ చేసిన దాఖలాలు లేవని... తన తండ్రి, తాతలు చేసినవి చెప్పుకుంటూ పబ్బం గడపుతూ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఊరందూరు ఆలయాన్ని 30 ఏళ్లు బొజ్జల కుటుంబం పట్టించుకోకుంటే తన హయాంలో జీర్ణోద్ధరణ, కుంభాభిషేకం చేయించినట్లు తెలిపారు. ముస్లిం కుటుంబాలకు మేనమామ సాంగెం, పేదకుటుంబాల్లో ఎవరైనా చనిపోతే ఆర్థిక సాయం చేస్తున్నట్లు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి పార్టీ కార్యాలయంలో తాను అందుబాటులో ఉంటానని, తాను లేని పక్షంలో తన కుమార్తె పవిత్రారెడ్డి ఉంటూ సమస్యలపై స్పందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజలు మరోసారి తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు, మిద్దెల హరి, లోకేష్‌యాదవ్, పగడాల రాజు, వయ్యాల కృష్ణారెడ్డి, జయగోపాల్, మల్లికార్జునగౌడ్, నాని, మున్నా, రవి గౌడ్, కురేష్, శంకర్, సుబ్రహ్మణ్యంరెడ్డి, నాగేందర్‌రెడ్డి, బాబు, మునిరాము, మేకల కిషోర్, లక్ష్మీపతిరెడ్డి, పార్థసారథిగౌడ్, సూర్యప్రకాష్, సుమతమ్మ, కృష్ణ, ఢిల్లీ బాబు, గంగాధర్, భాస్కర్, హమీద్, మీర్జావలి, శ్రీనివాసులుఆచారి, సుబ్రహ్మణ్యం ఆచారి, మునస్వామి, శంకర్, కరీముల్లా, రవి, ప్రేమ్, మదన్‌మోహన్‌రెడ్డి, శివరామిరెడ్డి, రాఖీ, సుబ్రహ్మణ్యం, గణేష్, వెంకటమునిరెడ్డి, మునికృష్ణారెడ్డి, జీవన్ రామగిరిగౌడ్, వసంతగౌడ్, జ్యోతి, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే మధు, ఎంపీ గురుమూర్తికి ఆత్మీయ స్వాగతం



ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి పోటెత్తిన అభిమానం

చంద్రబాబు అధికారంలోకి వస్తే కరువే!



పెద్ద పాండూరులో ప్రచారం చేస్తున్న నూకతోటి రాజేష్

- సంక్షేమం కొనసాగాలంటే మళ్లీ జగనన్నే రావాలి
- సేవకుడిగా పనిచేస్తా..ఆదరించండి
- సత్యవేడు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్



తొండంబట్టులో రాజేష్ ప్రచారం

వరదయ్యపాళెం: చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు తాండవించడం ఖాయమని సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. బుధవారం ఆయన యానాదివెట్టు, పెద్దపాండూరు, తొండంబట్టు, కంచరపాళెం గ్రామ పంచాయతీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామస్తులు ప్రచారాల్లో పాల్గొని డప్పులు, వాయిద్యాలు, బాణసంచా పేలుళ్ల మధ్య రాజేష్‌కు ఘనస్వాగతం పలికారు. మేమంతా జగన్ వెంటే అంటూ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేష్‌కు మద్దతు పలికారు. రాజేష్ ప్రజలతో మమేకమై తనకు మద్దతు పలకాలని కోరారు. ఆయన మాట్లాడుతూ తాను సేవకుడిగా సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడడంతో పాటు ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. 2014 ఎన్నికల్లో బీజేపీ, జనసేనతో జతకట్టి మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆయన దుయ్యబట్టారు. గత టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ పాలనకు తేడాను గమనించి ఓటు వేయాలని ఈ సందర్భంగా కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే మళ్లీ జన్మభూమి కమిటీలు వస్తాయని, పేద ప్రజలకు న్యాయం జరగదన్నారు. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మండల పార్టీ కన్వీనర్ నాయుడు దయాకర్‌రెడ్డి, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు దామోదర్‌రెడ్డి, జిల్లా మహిళా కన్వీనర్ బొర్రా మాధవిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హరిబాబురెడ్డి, రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్‌బాబు, జేసీఎస్ కన్వీనర్ చిన్నా, జిల్లా కార్యవర్గ సభ్యుడు బందిల సురేష్, సర్పంచులు సామర్ల సుజాతమ్మ, బందిల సుజన, ఎంపీటీసీలు సామర్ల భువనేశ్వరి, అంకమ్మ, శ్రీకాళహస్తీశ్వరాలయ ట్రస్టు బోర్డు సభ్యులు పెద్దిరెడ్డి మల్లికార్జునరెడ్డి, మండల ప్రచార కన్వీనర్ చిలమత్తూరు భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కో–కన్వీనర్ శోభన్ యాదవ్, మండల యూత్ కన్వీనర్ వినోద్ యాదవ్, నేతలు భానుప్రకాష్‌రెడ్డి, తిరుపాల్, నాని, మహేంద్ర, మునస్వామి యాదవ్, రాధాకృష్ణ, చెంచుబాబు, సురేష్, గోపి పాల్గొన్నారు.

నవరత్నాలతో ఇంటింటా సంక్షేమ వెలుగులు



గాజులమండ్యంలో ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

రేణిగుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్నాలు పథకాలతో సకల జనుల సంక్షేమం సాధ్యమైందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి అన్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యం పంచాయతీ తూర్పు వీధి, నీలిసానిపేట, రజక కాలనీల్లో బుధవారం సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించి, బుక్‌లెట్‌లను అందజేశారు. 30ఏళ్ల పాలనలో బొజ్జల కుటుంబం అభివృద్ధిని విస్మరిస్తే, నాలుగున్నరేళ్లలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అభివృద్ధి పథంలో నడిపించారని, మరోసారి గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేస్తారని తెలిపారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా అర్హులందరికీ పారదర్శకంగా పథకాలు అందాయని గుర్తుచేశారు. ఈ పాలనలో లబ్ధి పొందిన ప్రతిఒక్కరూ వైఎస్సార్‌సీపీకి అండగా నిలిచి మరోమారు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఆకట్టుకున్న ప్రచార సరళి

ఎన్నికల ప్రచార పర్వంలో శ్రీవాణిరెడ్డి ఆయా గ్రామస్తులతో మమేకమయ్యారు. ఇంటింటికీ వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల దీవెలను తీసుకుంటూ, చిన్నారులను ఎత్తుకుని ముద్దాడుతూ ప్రచారంలో ముందుకు కదిలారు. బుధవారం గాజులమండ్యంలో ఓ రజక మహిళను ఆప్యాయంగా పలకరించి కాసేపు ఐరన్ బాక్స్‌తో దుస్తులను ఇస్త్రీ చేశారు. ప్రతి ఇంట ఆమెకు మహిళలు పూలమాలలు వేస్తూ, కర్పూర హారతులు పట్టి ఎనలేని అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు తిరుమలరెడ్డి, ఎంపీపీ కలపాటి హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు సంధ్యారాణి, పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గంగారి రమేష్, ఎంపీటీసీ సభ్యుడు జువ్వల ధనంజయరెడ్డి, పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి జువ్వల దయాకర్‌రెడ్డి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పన్నీరుకాల్వ శ్రీధర్‌రెడ్డి, నేతలు మహేంద్రముని, ధనేశ్వరిరెడ్డి, మోహన్‌రెడ్డి, రాజారెడ్డి, ప్రసాద్‌యాదవ్, శేఖర్‌రెడ్డి, గజేంద్ర, బెనర్జీ, విజయ్, మదన్‌మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, పలువురు మండల నాయకులు పాల్గొన్నారు.



ఇస్త్రీ చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి

జగనన్నతోనే పారదర్శక పాలన



గాజులమండ్యం ఎన్నికల ప్రచారంలో యువత

రేణిగుంట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పారదర్శక పాలన సాధ్యమైందని గాజులమండ్యం యువత పేర్కొంది. చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ వివక్షత చూపిస్తూ అనేకమార్లు కించపరిచే విధంగా మాట్లాడారని మండలంలోని గాజులమండ్యం సచివాలయ పరిధిలో పనిచేస్తున్న 26మంది గ్రామ వలంటీర్లు వారం రోజుల కిందట తమ పదవులకు రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బుధవారం గాజులమండ్యంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి శ్రీవాణిరెడ్డి ఎన్నికల ప్రచారంలో వారంతా పాల్గొని వైఎస్సార్‌సీపీ తరఫున ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తేనే పేదల సంక్షేమం కొనసాగుతుందని విశ్వసించి, తామంతా వైఎస్సార్ సీపీ గెలుపు కోసం ప్రచారం చేస్తామని తెలిపారు.

జగదానంద కారక..



శ్రీకాళహస్తి: పూజా ద్రవ్యాలు సమర్పిస్తున్న చైర్మన్, ఈఓ



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం అనుబంధంగా పట్టణంలోని నెహ్రూవీధిలో ఉన్న శ్రీపట్టాభి రామ మందిరంలో శ్రీసీతారాముల కల్యాణం బుధవారం నయనానందకరంగా జరిగింది. శ్రీరామనవమిని పురస్కరించుకుని ఆలయంలో వేదపండితులు కల్యాణాన్ని నిర్వహించారు. ఏటా వరదరాజస్వా మి ఆలయ ఆవరణలో కల్యాణోత్సవం నిర్వహించేవారు. ఆలయంలో జీర్ణోద్ధరణ పనులు జరుగుతుండంతో రోడ్డుపై బహిరంగ వేదిక ఏర్పాటు చేశారు. మొదట స్వామి,అమ్మవార్లను సుందరంగా అలంకరించి వేదికపై కొలువుదీర్చి వేదమంత్రోచ్చారణలతో కల్యాణోత్సవం నిర్వహించారు. కల్యాణఘట్టం తిలకించేందుకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేశారు. వేదపండితులు తలంబ్రాల నుస్వామి అమ్మవార్లకు పోసి పూలమాలలు వేసి కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఏర్పేడు: మండలంలోని శ్రీరామ మందిరాల్లో బుధవారం నవమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో శ్రీరాముని విగ్రహాలు, చిత్రపటాలకు వివిధ రకాల అభిషేకాలు చేసి, విశేష పూజలు నిర్వహించారు. పాపానాయుడుపేట శ్రీసీతారామ ఆలయంలో సీతారామ కల్యాణోత్సవం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం జరిగింది.

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: పల్లమాల శ్రీఅభయఅంజనేయస్వామి దేవాలయంలో శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు విగ్రహాలకు అభిషేకాలు చేసి, విశేషంగా అలంకరించారు. స్థానిక శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి, గాజులపెళ్లూరు శ్రీసీతారాముల ఆలయంలో, నీర్పాకోట చెంగాళమ్మ పరమేశ్వరి దేవత, కనమనంబేడు వేమలమ్మ, కాటూరు రామాలయంలోని సీతారాముల చిత్రపటాలను పూలతో అలంకరించి, పూజలు చేశారు. శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి, పద్మావతి, అలిమేలుమంగమ్మ ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, పూజలు చేశారు. ఉత్సవమూర్తులను పల్లకిపై కొలువుదీర్చి ప్రకారోత్సవ నిర్వహించారు.

సత్యవేడులో..

సత్యవేడు: స్థానిక కోదండరామస్వామి ఆలయంలో కమనీయంగా సీతారాములు కల్యాణోత్సవం జరిగింది. ఆలయంలోని ఉత్సవ విగ్రహాలను అలంకరించి 12 గంటల సమయంలో అభిజిత్ లగ్నంలో కల్యాణం ఆలయ అర్చకులు నిర్వహించారు. మహిళలకు పసుపు కుంకుమ, గాజులు పంపిణీ చేశారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: సిద్ధిరాజుకండ్రిగ లక్ష్మీగణపతి హనుమతీశ్వరాలయం, కీళపూడి షిరిడీ సాయిబాబా ఆలయం, రాజానగరం కోదండరామాలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేక పూజలు చేసి, విశేష అలంకరణలు చేశారు. భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. కీళపూడిలో, సిద్ధిరాజు కండ్రిగలలో కల్యాణాన్ని సంప్రదాయబద్ధంగా కల్యాణం నిర్వహించారు. పిచ్చాటూరు శ్రీ ద్రౌపదీ పండరి భజన బృందం నిర్వహించిన చిన్నారుల కోలాట భజనలు అందరినీ ఆకట్టుకుంది.

రేణిగుంట మండలంలో..

రేణిగుంట: మండలంలోని గుత్తివారిపల్లెలో వెలసిన శ్రీకోదండరామాలయంలో బుధవారం శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణలు జరిగాయి. సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. సి.తిరుమలరెడ్డి, ఆర్.మల్లవరం సర్పంచ్ బాబ్జిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ గణేష్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రహీం, గంగయ్య ఆలయంలో సీతారాములను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ చెంగల్రాయరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, ఢిల్లీరెడ్డి, లోకనాథరెడ్డి, వెంకట్రామిరెడ్డి, మునిరెడ్డి, మునయ్య, మురళి, ధనంజయరెడ్డి పాల్గొన్నారు. కాగా రేణిగుంట భజనగుడి వీధిలోని రాములువారి ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

వరదయ్యపాళెంలో..

వరదయ్యపాళెం: పెద్ద పాండూరులోని సీతా సమేత కోదండరామస్వామి, వరదయ్యపాళెంలోని వీరభద్రస్వామి, హీరో పరిశ్రమ సమీపంలోని సీతారామ కోదండరామాలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు వైభవంగా జరిగాయి. ఉదయం పాండూరు కోదండరామస్వామి ఆలయంలోని ధ్వజస్తంభానికి ధ్వజారోహణ పూజలతో ఉత్సవాలకు అంకురార్పణ చేశారు. మాదనపాళెంకు చెందిన సీతారామ కోదండరామాలయంలో శ్రీరామనవమి సందర్భంగా బుధవారం సాయంత్రం స్వామి అమ్మవార్ల కల్యాణం అశేష భక్తజన వాహిని నడుమ ఘనంగా జరిగింది.

నారాయణవనంలో..

నారాయణవనం: స్థానిక పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీరామనవమిని వేడుకగా జరుపుకున్నారు. సీతారామచంద్రమూర్తికి స్నపన తిరుమంజనం నిర్వహించి ధూప, దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం ఉత్సవర్లు తిరుచ్చి వాహనంపై గ్రామ వీధుల్లో స్వామివారు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఆయానికి చేరుకున్న ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు. స్థానిక వీరరాఘవస్వామి దేవస్థానంలో ఉదయం సాముహికంగా శ్రీరామనవమి ఉత్సవాన్ని జరుపుకున్నారు.



వరదయ్యపాళెంలో ధ్వజారోహణం



నారాయణవనంలో గ్రామోత్సవం



జీఎన్‌కండ్రిగ : అభయాంజనేయస్వామి ఆలయంలో..



ఏర్పేడు : పాపానాయుడుపేటలో..



సత్యవేడు: కోదండరామస్వామి ఆలయంలో..



పిచ్చాటూరు: సిద్ధిరాజుకండ్రిగలో కల్యాణోత్సవం



రేణిగుంట: గుత్తివారిపల్లిలో విశేషాలంకరణ

ఘనంగా సరస్వతీ పూజ



సరస్వతీ పూజలో విద్యార్థులు

నాగలాపురం: మండలంలోని రాజులకండ్రిగ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సరస్వతీ పూజను బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంఈఓలు బాబయ్య, జనార్దన్ రాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సీతారామరాజు, రఘురామరాజు, హెచ్ఎం తంగారాజ్, సోమలత, ప్రసాద్‌రాజు, భాస్కరన్, రమేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కండలేరులో 7.636 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం 7.636 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి సత్యసాయి గంగకు 250 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.